# Influence of God's Name

God's name is very valuable and it is a boat for our life's problems. Chanting few minutes of our chosen God's name will make us happy and our day will be full of enthusiasm. We may select any God's name and form which we like or we may follow our traditional deity's name and form inherited from our parents. The important point here is to concentrate and keep our mind on God's form. Time of chanting or reciting God's name is very vital. The guidelines from the scriptures or from elevated souls (Saints etc) are to be followed if we want full benefit of God's name chanting. In this life of ocean, name chanting is a ship which can solve all our problems. Chanting God's name before Sun rise is the most desired time.

Sri Sathya Sai Seva Organisation facilitates this in the form of an activity called 'Nagar Sankeertan'. Members or devotees will start this activity from Sathya Sai Mandir or from a house of any devotee, chant 21 times Omkaram, Suprabhatam and start Nagar Sankeertan with Ganesh prayer. Gents and ladies will form into separate lines and walk slowly while singing songs and thus awaking the people around the area with divine names. This activity takes about 30 to 45 minutes and members return to the point where it started and close the activity by offering Harathi. Songs comprising the divine names of Rama, Krishna, Govinda, Allah, Jesus etc can be sung in Nagar Sankeertan.

The members of Sathya Sai Seva Organisation welcome people from all religions, all castes and all countries. Sathya Sai Seva Samithi, Saroornagar has been conducting various spiritual and service activities and we welcome you to all our activities. Please come and take part in activities and be blessed by God. There is no membership fee in this Organisation. The only requirement is pure heart and faith in God. Join Nagar Sankeertan when it is happening in your area or join at Sri Sathya Sai Mandir.


## Sri Sathya Sai Seva Samithi, Saroor Nagar

Ligojiguda, Global Aware Hospital Road, Hyderabad-500035

**Convener : Sri S Yadagiri Rao, Cell No 9652807599**

Mandir Pujari : Sri Rama Krishna, Cell No 9030757721

info@ssssoapts.org http://ssssoapts.org



# భగవంతుడి నామముయొక్క ప్రభావము

భగ'వంతుడి నామము ఎంతో విలువైనదే కాక మన జీవిత సమస్యలకు, జీవనగమ్యానికి ఒక నావ వంటిది. కేవలం ప్రతి రోజు కొద్ది సమయం మన ఇష్టదైవము యొక్క నామము జపించడం, స్మరించటం వలన మన దినచర్య ఎంతో సంతోషంగాను ఉల్లాసవంతంగానూ వుంటుంది. మనకిష్టమైన ఏరూప నామములనైనా ఎంచుకొనవచ్చు లేదా మన తల్లితండ్రుల నుంచి మనకు సాంప్రదాయకంగా వచ్చిన భగవంతుడి రూప నామములైనా మనము ఎంచుకొనవచ్చు. ఇక్కడప్రధానమైన విషయం భగవంతుని పైన ఏకాగ్రతతో మనస్సు నిలపటం. ఏ సమయంలో నామ స్మరణ చేయాలి అనే విషయం కూడా చాల ముఖ్యమైనది. శాస్త్ర ప్రమాణాలను గాని, మహానుభావులు చెప్పిన విధముగా గాని నామ స్మరణ చేస్తే పూర్తి ఫలితం పొందవచ్చు. మన జీవితమనే సముద్ర ప్రయాణములో నామమనే నౌక అన్ని సమస్యలకు పరిష్కారం. సూర్యోదయం కాకముందు బ్రాహ్మీముహూర్తంలో భగవంతుని నామ స్మరణం చేయడం అత్యుత్తమము.

శ్రీ సత్యసాయి సేవా సంస్థలో “నగర సంకీర్తన” అనే ఒక చక్కటి ఆధ్యాత్మిక కార్యక్రమము, ఈ అవకాశం కల్పిస్తున్నది. సభ్యులు (భక్తులు) సత్యసాయి మందిరం నుంచి గాని ఎవరైనా భక్తుని ఇంటి నుంచి గాని 21సార్లు ఓంకారం మరియు సుప్రభాతం పఠించిన పిదప సభ్యులు వరుస క్రమములో (పురుషులు స్త్రీలు వేరు వరుసలలో) శ్రీగణేశ ప్రార్ధనతో “నగర సంకీర్తన” ప్రారంభించి, నెమ్మదిగా వీధులలో నడుచుకుంటూ ఎలుగెత్తి భజన పాటలు పాడుతూ సుమారు 30 నుంచి 45 నిముషాలు భగవన్నామ స్మరణ తో చుట్టు ప్రక్కలవారిని నిద్రమేల్కొలుపుతూ ప్రారంబించిన స్థలానికి తిరిగివచ్చిన వెంటనే హారతితో ఈ కార్యక్రమము ముగుస్తుంది. అన్ని మతాలకు సంభందించిన భజనపాటలు ఈ నగర సంకీర్తనలో పాడతారు. శ్రీరామ, శ్రీకృష్ణ, గోవింద, అల్లా, ఏసు, బుద్ధ మొదలగు పవిత్రమైన నామముల భజనపాటలు ఈ నగర సంకీర్తనలో పాడవచ్చు.

శ్రీ సత్యసాయి సేవాసంస్థలో అన్ని మతాలవారికి, కులాల వారికి అన్ని దేశాలవారికి సభ్యులు సాదరస్వాగతం పలుకుతారు. సత్యసాయి సేవాసమితి సరూర్‌నగర్ నందు అనేక ఆధ్యాత్మిక మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. రండి మీరు కూడా ఈ సేవలలో పాల్గొని భగవంతుడి అనుగ్రహం పొందండి. సేవాసమితి లో చేరుటకు ఎలాంటి రుసుము ఉండదు. కేవలం మంచి మనస్సు భగవంతుడి పై విశ్వాసం ఉంటేచాలు. రోజు మీ ఏరియాలో 'నగరసంకీర్తన' ఉన్నప్పుడు మీరు పాల్గొనవచ్చు లేదా శ్రీసత్యసాయి మందిరం నుంచి పాల్గొనవచ్చు.

**సత్యసాయి సేవాసమితి, సరూర్‌నగర్**

లింగోజిగూడ, గోబల్ అవేర్‌హాస్పిటల్ రోడ్, హైదరాబాద్ - 500035

**సేవాసమితి కన్వీనర్:** శ్రీ. ఎస్. యాదగిరి రావు - 9652807599

**మందిరం పూజారి:** శ్రీ రామకృష్ణ - 9030757721

info@ssssoapts.org http://ssssoapts.org